# సీఎం సహాయనిధి పేదలకు వరం

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



లబ్ధిదారులకు సీఎం సహాయనిధి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తదితరులు

సికింద్రాబాద్, జనవరి 5: సీఎం సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. నియోజకవర్గంలోని అడ్డగుట్టకు చెందిన శ్రీనివాస్, పార్సీగుట్టకు చెందిన విజయ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ.. సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే కార్యాలయాన్ని సాయం కోసం ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయించారు. సీఎం సహాయనిధి నుంచి శ్రీనివాస్‌కు రూ.1.50 లక్షలు, విజయ్‌కుమార్‌కు రూ.లక్ష మంజూరైన ఎల్‌వోసీ పత్రాలను ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని, ఏ సమస్య ఉన్నా ప్రజలు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.



విబ్సన్ ఫార్మా వార్షిక డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తదితరులు

### ఫార్మా డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జంటనగరాలకు చెందిన ప్రముఖ విబ్సన్ ఫార్మా సంస్థ వార్షిక డైరీ 2024ను శుక్రవారం సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇటీవలి కాలంలో ఫార్మా రంగంలో అధునాతన మార్పులు చోటు చేసుకుంటున్నాయని, రోగులకు మేలు చేకూర్చేలా అన్ని సంస్థలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విబ్సన్ ఫార్మా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, బీఆర్‌ఎస్ సీనియర్ నేత సుంకు రామ్‌చందర్, బీఆర్‌ఎస్ యువ నేత కిరణ్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఓయూ ఇంగ్లిష్ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ విజయ



ప్రొఫెసర్ విజయను సన్మానిస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 5: ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లిష్ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ విజయ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు విద్యార్థి నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు డాక్టర్ కొర్ర ఈశ్వర్‌లాల్, విష్ణు రమావత్, డాక్టర్ కవిత, డాక్టర్ బాలునాయక్, బానోత్ రవీందర్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ



న్యూ సిటీ కాలనీలో ముస్లిం మైనారిటీ నాయకుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, షకీబ్, సిరాజ్, జమీల్, గణేశ్, నరసింహ పాల్గొని.. పేదలు, పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

*– కంటోన్మెంట్, జనవరి 5*

## 18 ఏండ్లుగా స్వాములకు అన్నప్రసాదం



చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయంలో అయ్యప్ప స్వాములకు ప్రతి సంవత్సరం 41రోజులు నిత్యాన్నదానం చేస్తున్న ప్రభుగుప్తా గురుస్వామిని పలువురు అభినందించారు. 18 సంవత్సరాలుగా అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం చేస్తున్న ప్రభుగుప్తా గురుస్వామిని శుక్రవారం ఆలయంలో పలువురు అయ్యప్పస్వాములు, బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి, శ్రీను, సాయిబాబా, రమేశ్, స్వాములు వెంకటేశ్వర్‌రావు , హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

*– సికింద్రాబాద్, జనవరి 5*

## ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 5: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి, మూడు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 24వ తేదీ లోపు, రూ. 300 అపరాధ రుసుముతో 30వ తేదీ వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. ఈ పరీక్షలను మార్చిలో నిర్వహిస్తామని, పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొన్నారు. వివరాలకు www.osmania.ac.inలో చూసుకోవాలని కోరారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, జనవరి 5: డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని మహ్మద్‌గూడలోని ఏకే ఫంక్షన్ హాల్ ప్రాంతంలో సీవరేజి నిర్మాణ పనులను కార్పొరేటర్ హేమ, నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దాదాపు రూ.5 లక్షలతో సీవరేజి పనులు చేపట్టామని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం కృష్ణ, మేనేజర్ నవ్య, బీఆర్‌ఎస్ నాయకులు జాకీర్, మామూ, కరీంలాలా, సద్దాం, అజ్గర్ పాల్గొన్నారు.



షాబాద్‌గూడలో సీవరేజి పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ హేమ తదితరులు

### సద్వినియోగం చేసుకోండి..

ఇందిరానగర్ కమ్యూనిటీ హాలులో జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని కార్పొరేటర్ హేమ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా పరిపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీలకు అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. డివిజన్ ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన ఇన్‌చార్జి సువర్ణ, అధికారులు హబీబ్, పద్మారావు, శ్రీకాంత్, నేహా, సంధ్యారాణి పాల్గొన్నారు.

## వైద్య సదుపాయాలు కల్పించండి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 5: రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, గిరిజన గూడాలు, తండాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర హెల్త్ డైరెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రవీందర్ నాయక్‌ను గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శరత్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలని కోరారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.




హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌నాయక్‌ను సన్మానిస్తున్న గిరిజన శక్తి నాయకులు

### లేడీస్ హాస్టల్‌ను సందర్శించిన

## ఓయూ ఉన్నతాధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 5: ఉస్మానియా యూనివర్సిటీ లేడీస్ హాస్టల్‌లోకి అగంతకులు చొరబడటంతో తమకు భద్రత కల్పించాలని విద్యార్థినులు గురువారం ఆందోళన చేసిన నేపథ్యంలో ఉన్నతాధికారులు శుక్రవారం హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్ వెనుకవైపు ప్రహరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డైరెక్టర్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



లేడీస్ హాస్టల్‌లో విద్యార్థినులతో మాట్లాడుతున్న అధికారులు



### క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీనివాస్ నగర్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయం వార్షిక క్యాలెండర్ 2024ను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సీతాఫల్‌మండిలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. *–సికింద్రాబాద్*




భారతీయ ఓబీసీ సమాఖ్య ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో మంత్రి సీతక్క తిరుమలగిరికి చెందిన పోత సునీతను సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

*– బొల్లారం, జనవరి 5*


Notice to Show Cause Why Execution should not Issue (Order XXI Rule 22 & 16 of Code of Civil Procedure)

**IN THE COURT OF I ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURTS; AT : SECUNDERABAD**

**E.P.No. 158 OF 2023**

**IN**

**O.S.No. 17 OF 2019**

**Between:**

G. Kishan Rao and two others ...Decree Holders

AND

Gujjar Sailesh Kumar ...Judgement Debtor

To

Gujjar Sailesh Kumar, S/o. Late G.Nagender Rao, Aged 57 years, Occ: Business, R/o. H.No. 4-1-42, Old Bhoiguda, Secunderabad-500 003. ...Judgment Debtor

Whereas the above-named Decree Holders have made Application to this Court for Execution of Decree in Suit No. 17 of 2019 on the allegation that the said Decree has been transferred to him by assignment or without assignment this is to give you Notice that you are to appear before this Court on the **22nd day of January, 2024** to Show Cause why Execution should not be granted.

Given under Order of the Court on the 29th of November, 2023.

By Order of the Court

**SRIDHAR LENDALAY & P. MANJULA**

Advocates

Chambers at 6-3-74, Balanagar, Hyd-42,

**Mobile: 98480-82044, Off: 040-40242044.**